సీల్డ్ టెండర్ డ్రాలో పాల్గొన్న దేవస్థానం అధికారులు, ప్రజాప్రతినిధులు

సోమేశ్వరాలయానికి రూ.6.84లక్షల ఆదాయం

పాలకుర్తి, జనవరి 11: పాలకుర్తిలోని స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అభిషేకం వాహన పూజ సామగ్రి సరఫరా చేసేందుకు షెడ్యూల్ అమ్మకం ద్వారా రూ.6.60లక్షలు, ఇతర వేలం ద్వారా రూ.24వేలు వచ్చినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. గురువారం ఆలయంలోని కల్యాణ మండపంలో సీల్డ్ టెండర్ డ్రా నిర్వహించగా, 66మంది షెడ్యూల్ కొనుగోలు చేశారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కే మహేందర్‌కుమార్ డ్రా తీశారు. మండలంలో తిరుమలగిరి గ్రామానికి చెందిన కూటికంటి నరేశ్‌గౌడ్ టెండర్‌ను దక్కించుకున్నాడు. కార్యక్రమంలో సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి రమేశ్‌శర్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల సేవకు నా వేతనం వెచ్చిస్తా : ఎమ్మెల్యే పల్లా

జనగామ చౌరస్తా, జనవరి 11 : జనగామ శాసన సభ్యుడిగా తనకు వచ్చే వేతనాన్ని పేదల సేవకు వెచ్చిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్లబ్‌లో సభ్యుడిగా చేరిన తనకు నెల రోజులపాటు పేదలకు ఉచిత అన్నదానం చేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీభాష్యం రఘు, రీజియన్ పూర్వ చైర్మన్ వీ ప్రసాదరావు, జల్లా పూర్వ గవర్నర్లు డీ లవకుమార్‌రెడ్డి, కన్నా పరశురాములు, రాజశేఖర్, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, ప్రవీణ్, ఉపేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, సీతారాం, గౌస్ మొహినుద్దీన్, వెంకటనారాయణ గౌడ్, శేషాద్రి, మల్లారెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తిరుమలనాథ స్వామికి వెండి కిరీటం బహూకరణ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 11: మండల కేంద్రంలోని తిరుమలనాథస్వామి ఆలయానికి స్థానికుడు కొలిపాక సతీశ్-సునీత వివాహ వార్షికోత్సవం సందర్భంగా వెండి కిరీటాన్ని బహూకరించారు. ఆలయంలో నిత్యం పూజలు చేసే సతీశ్ దంపతులు ధనుర్మాసం సందర్భంగా గురువారం అర్చకుడు రామానుజాచార్యులకు కిరీటం అందించినట్లు తెలిపారు.

సర్టిఫికెట్ అందుకుంటున్న విక్రమ్

రాష్ట్రస్థాయి చిత్రలేఖనంలో గురుకుల విద్యార్థి ప్రతిభ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 11: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టీ విక్రమ్ రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జీ కాళహస్తి గురువారం తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి సర్టిఫికెట్‌తోపాటు రూ.10వేల బహుమతి అందుకున్నట్లు పేర్కొన్నారు. మరో ఐదుగురు విద్యార్థులు పాల్గొని సర్టిఫికెట్లు అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా విక్రమ్, ఉపాధ్యాయుడు వేణుమాధవ్‌ను యాదాద్రి రీజినల్ కోఆర్డినేటర్ రజినితోపాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ జమున

పారిశుధ్య పనులను పకడ్బందీగా చేయాలి

అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, జనవరి 11: పారిశుధ్య పనులను పకడ్బందీగా చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని వార్డుల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. చెత్త సేకరణ సమయంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, వార్డుల్లో శానిటేషన్ పనులకు సంబంధించి ఫిర్యాదుల రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూళ్లలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **SALLURI MANJULA RANI** (New Name), previously called **KARUPOJU MANJULA RANI** (Old Name), and R/o. H.No. 40-1-74, Mamnoor, Near: IOB Bank, Khila Warangal Mandal, Warangal Dist.- 506166, T.S., India. and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

'విద్యార్థులు పట్టుదలతో చదవాలి'

బచ్చన్నపేట, జనవరి 11: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని క్రమ శిక్షణతో పాటు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని బచ్చన్నపేట ఎస్సై కంకల సతీశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో హమారా విలేజ్ బృందం సభ్యులు పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు, కంపాక్స్ బాక్సులు, ఆట వస్తువులు అందించారు. అనంతరం హెచ్ఎం రఘువీర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎస్సై మాట్లాడారు. పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులతో కలిసి తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ వైభవం తేవాలనే లక్ష్యంతో పాఠశాలకు రంగులు వేయించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఆలోచింపజేసే విధంగా బొమ్మలు, రంగు రంగుల ఆకర్షణీయమైన చిత్రాలు వేయడం సంతోషమన్నారు. ఈ సందర్భంగా బృందాన్ని ఎస్సైతో పాటు సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ నర్సింహులు, ఉపాధ్యాయులు పద్మజ, రమాదేవి, మంచాల వెంకటయ్య, నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, కానిస్టేబుళ్లు జమాలొద్దీన్, యాదగిరి, సత్యనారాయణ, హమారా విలేజ్ బృందం సభ్యులు కే ఉదయ్‌కుమార్, కే శ్రీనివాస్, కే కార్తీక్, సద్దాం, రాజశేఖర్, కిరణ్, చంద్రం పాల్గొన్నారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

- **జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**
- **జిల్లా కేంద్రంలోని వార్డుల్లో విస్తృత పర్యటన**

రైల్వే అండర్ పాస్‌ను పరిశీలించి మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, జనవరి 11 : అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి, సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. 12వ వార్డు వీవర్స్ కాలనీ నుంచి ధర్మకంచ మినీ స్టేడియం వైపు వెళ్లే దారిలో కొత్తగా నిర్మించిన రైల్వే అండర్ పాస్‌ను పరిశీలించారు. అండర్ పాస్ కింద నుంచి వాహనదారుల రాకపోకల కోసం రూ.15లక్షలతో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉండగా, అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం పక్కనే ఉన్న భక్తమార్కండేయ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ప్రభుత్వం తరపున అందించే అల్పాహారాన్ని స్వయంగా ఎమ్మెల్యే విద్యార్థులకు వడ్డించారు. అనంతరం ఎన్ఎంఆర్ గార్డెన్‌లో కేజీబీవీ బాలికల ఆత్మరక్షణ కోసం నిర్వహించిన కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో బాలికలు ఉత్తమంగా రాణించాలని పిలుపునిచ్చారు. కరాటే శిక్షణ పూర్తి చేసుకున్న బాలికలకు ప్రశంసా పత్రాలతోపాటు మెమెంటోలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునా లింగయ్య, కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, గుర్రం భూల క్ష్మీనాగరాజు, బొట్ల శ్రీనివాస్, ముస్త్యాల దయాకర్, సమద్, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, నాయకులు పసుల ఏబేల్, సేవెల్లి సంపత్, రిటైర్డ్ కల్నల్ మాచర్ల భిక్షపతి, నీల యాదగిరి, గజ్జెల నర్సిరెడ్డి, ఊడ్గుల కిష్టయ్య, కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, మధుసూదన్, ఎనగందుల కృష్ణ, రెడ్డి రత్నాకర్‌రెడ్డి, జీ కృష్ణ, పట్టణ సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజు పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

పాలకుర్తి, జనవరి 11 : మంచుప్పుల రేషన్ డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లయ్ అధికారులు తెలిపారు. గురువారం సివిల్ సప్లయ్ డీటీ శ్రీనివాస్, దేవానాయక్ రేషన్ షాపును తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. బియ్యం నిల్వలు తక్కువ ఉన్నందున ప్రభుత్వ నిబంధనల మేరకు డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా చెన్నూరు, విస్నూర్, పాలకుర్తిలో రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని కొందరు బహిరంగంగా విక్రయిస్తున్నారని, కొన్నవారిపైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'మాదక ద్రవ్యాలు అమ్మితే కఠిన చర్యలు'

జఫర్‌గఢ్, జనవరి 11: మండలంలోని అన్ని గ్రామాల్లో మత్తు, గంజాయి, మాదక ద్రవ్యాలు అమ్మినా, కొనుగోలు చేసినా చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్సై మహేందర్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్ ఝా ఆదేశాల మేరకు జఫర్‌గఢ్‌లోని కిరాణం, జనరల్ స్టోర్స్, పాన్ షాపుల్లో ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. నిషేధిత పదార్థాలు అమ్మినా, కొనుగోలు చేసినా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 11 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు 7నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాలకు ఈనెల 12నుంచి ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. telanganamscg g.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఓసీ విద్యార్థులు రూ.200, ఇతరులు రూ.125 ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం

లింగాలఘనపురం, జనవరి11: నవాబుపేటకు చెందిన అథ్లెటిక్స్ క్రీడాకారుడు గోగికార్ చందు జనగామ మినీ స్టేడియంలో డిసెంబర్ 14న జరిగిన '19వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్ మీట్' అండర్-16 గేమ్స్ 4కేజీ షాట్‌పుట్‌లో ఎంపికయ్యాడు. గుజరాత్ రాష్ట్రంలో ఫిబ్రవరి 12నుంచి 19వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ తరపున పాల్గొననున్నాడు. చందును జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి గురువారం శాలువాతో సత్కరించి, అభినందించారు. రూ.5వేలు ఆర్థిక ప్రోత్సాహం అందజేశారు. గోగికార్ రామచంద్రం, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జనగామ జట్టు

జనగామ చౌరస్తా, జనవరి 11: సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఈ నెల 11 నుంచి 14 వరకు జరిగే 49వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్లు తరలివెళ్లినట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తోటకూరి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులకు పట్టణంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, ముగింపు కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య సహకారంతో చైర్మన్ వై కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య యాదవ్ కలిసి బాలబాలికలకు క్రీడాదుస్తులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

చిల్పూరు సమ్మక్క-సారలమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

రాజ్‌కుమార్, శ్రీనివాస్

జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై వినయ్‌కుమార్

చిల్పూరు, జనవరి 11: మండల కేంద్రంలోని సమ్మక్క-సారలమ్మ ఆలయ నూతన కమిటీని సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు అధ్యక్షతన గురువారం ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా బొల్లం రాజ్‌కుమార్, వైస్ చైర్మన్‌లుగా తోట శ్రీనివాస్, శివరాత్రి సాలయ్య, రామోజు వీరనారాయణ, సూర్న రవీందర్, పిట్టల జంపయ్య, శివరాత్రి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా గనగోని నవీన్‌కుమార్, కోశాధికారిగా దోకి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా రాజారపు వీరయ్య, బుర్ర కోటిలింగం, గోవిందు రవి, నారగోని రవి, బోనగిరి రాములు, పోలు రవీందర్, కట్ట ఎల్లయ్య, పెరుక శంకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సమ్మక్క-సారలమ్మ జాతరకు చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని, వారి సౌకర్యార్థం 25ఎకరాల స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

లింగంపల్లి జాతర ఏర్పాట్ల పరిశీలన

మండలంలోని లింగంపల్లి గ్రామంలో నిర్వహించనున్న జాతర పనులను గురువారం జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిల్పూరు ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ మేడారంగా పేరుపొందిన లింగంపల్లి సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించిన పనులు, భక్తులకు సదుపాయాలు, వీఐపీ, ఉచిత దర్శనం క్యూలైన్లను, తాగునీరు, విద్యుత్, రవాణా పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. వారివెంట సర్పంచ్ ఎద్దునూరి రవీందర్, కందకోల్ల బాలరాజ్, కనుకంటి నరేందర్, తుత్తురి రాజు, ఉరటి రాజు, సాపల్లి రాజ్, ఉరడి శ్రీనివాస్, కంద రాజు, రావుల వెంకటన్న ఉన్నారు.

చాగల్లులో నేటి నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

సమావేశంలో మాట్లాడుతున్న సారంగపాణి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 11: మండలంలోని చాగల్లు గ్రామంలో నేటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి తెలిపారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు 16వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని, పోటీలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర, జిల్లా కమిటీల అనుమతితో, స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.60వేలు, రెండో బహుమతి రూ.40వేలను కడియం ఫౌండేషన్ అందిస్తుందని, మూడో బహుమతి రూ.30వేలను రాంబాబు, నాల్గవ బహుమతి రూ.20వేలను ఎంపీపీ కందుల రేఖాగట్టయ్య, ఐదో బహుమతి రూ.15వేలను అంబటి సత్యనారాయణరాజు, ఆరో బహుమతి రూ.10వేలను తోట కిరణ్, క్రీడలకు సంబంధించిన టీ షర్టులను ఉపసర్పంచ్ రజితారాజేశ్ అందించనున్నట్లు పేర్కొన్నారు.

సమావేశంలో రాజు, ప్రభాకర్, యాకయ్య, అన్నెపు ఐలయ్య, అరుణ్, శ్రీకాంత్, అనిల్, బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

లింగాలఘనపురం, జనవరి 11 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక గురువారం బహుమతులు అందించింది. పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు పాటలు, పద్య, ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాటల పోటీ సీనియర్స్‌లో జీ శివకుమార్, పీ మానస, జూనియర్స్‌లో రిషిక, ఎం భవాని, పద్యవిభాగం జూనియర్స్‌లో జీ చిత్ర, బీ లోకేశ్, జూనియర్స్‌లో రష్మిత, కార్తీక్, ఉపన్యాసం సీనియర్స్‌లో పొదల మానస, బోయిని అనూష, జూనియర్స్‌లో దుర్గాప్రసాద్, సాత్విక్ వ్యాసరచన సీనియర్స్‌లో బీ లోకేశ్, పీ పావని, జూనియర్స్‌లో కార్తిక, రష్మిత కన్సోలేషన్ బహుమతిని ఎం బాలమణి అందుకున్నది. కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ చెన్నూరి మల్లేశం, బాధ్యులు ఏదునూరి నాగరాజు, బోయిని రమేశ్, పల్లపు కార్తీక్, కాంప్లక్స్ హెచ్ఎం మల్లికార్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్‌గా శివకుమార్‌ను కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు



ఆర్డరు కాపీ

రఘునాథపల్లి, జనవరి 11: రఘునాథపల్లి సర్పంచ్‌గా పోకల శివకుమార్‌ను కొనసాగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయగా, స్టే ఆర్డర్ కాపీని జిల్లా పంచాయతీ అధికారి రంగాచారికి శివకుమార్ గురువారం అందజేశారు. అట్రాసిటీ కేసులో అరెస్టయిన సర్పంచ్ శివకుమార్‌ను పంచాయతీరాజ్ చట్టం -2018 సెక్షన్ 277 ప్రకారం సస్పెండ్ చేస్తూ కలెక్టర్ శివలింగయ్య ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ విభాగం అధికారులు ఈ నెల 6న ఉత్తుర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఉపసర్పంచ్ యాదరాములు 8న సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ క్రమంలో పోకల శివకుమార్ హైకోర్టును ఆశ్రయించగా ప్రజల అవసరాల కోసం పని చేస్తున్న శివకుమార్‌కు తిరిగి సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వుల కాపీని డీపీవోకు అందజేయగా, అదే కాపీని కలెక్టర్‌కు అప్పగించనున్నారు.

'పుస్తకావిష్కరణను విజయవంతం చేయాలి'

రఘునాథపల్లి, జనవరి 11: జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 13న నిర్వహించనున్న 'జ్ఞానపుష్పం పుస్తకావిష్కరణ' కార్యక్రమం, సభను విజయవంతం చేయాలని సర్పంచులు కొయ్యడ మల్లేశ్, ముప్పిడి శ్రీధర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రం తోపాటు ఖిలాషాపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పుస్తకావిష్కరణ బ్యానర్, వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. మండలంలోని ప్రజా, కుల సంఘాలు, విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో రచయిత, కవి నక్క సురేశ్, కొడిదేటి శంకర్, గజ్జి వీరవజ్రయ్య, కుమార్, రాజు, కట్ల సదానందం, అరూరి శ్రీనివాస్, చంద్రబాబు, విజయభాస్కర్‌రెడ్డి, రంగు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న మహిళల అరెస్ట్

రఘునాథపల్లి, జనవరి 11: గుడుంబా తయారు చేసి, విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఎస్‌వో భాస్కర్‌రావు గురువారం తెలిపారు. మండలంలోని మేకలగట్టు తండాకు చెందిన బానోత్ రేణుక, బానోత్ భద్రి కొన్ని రోజుల క్రితం గుడుంబా తయారు చేస్తూ పట్టుబడ్డారు. దీంతో ఎక్సైజ్ పోలీసులు తహసీల్దార్ యుగేంధర్ ఎదుట బైండోవర్ చేసి, ఇక నుంచి గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వదిలేశారు. కాగా, ఆ మహిళలు మళ్లీ గుడుంబా తయారు చేస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా, తహసీల్దార్ ఎదుట హాజరుపర్చారు. దీంతో రూ.లక్ష జరిమానా, లేదా సంవత్సరం జైలుశిక్ష అనుభవించాలని తెలుపగా, జరిమానా చెల్లించకపోవడంతో వారిని జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ గుడుంబా తయారు చేసినా, విక్రయించినా సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో నరేశ్, యాకూబ్, శ్రీనివాసరావు, సలీం, దస్తగిరి, ఉమారాణి పాల్గొన్నారు.

పేదలను ఆదుకుంటున్న ఎమ్మెల్యే 'పల్లా'

ఆర్‌బీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి



బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందిస్తున్న రమణారెడ్డి

బచ్చన్నపేట, జనవరి 11: పేదలను ఆదుకోవడంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముందున్నారని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దబ్బగుంటపల్లికి చెందిన ముచ్చనపల్లి ఇజ్రాయెల్ కుమారుడు అనారోగ్యంతో నిమ్స్ దవాఖానలో అడ్మిట్ అయ్యాడు. చికిత్స చేశాక, ఆపరేషన్ అవసమున్నది డాక్టర్లు చెప్పడంతో అందుకు అవసరమయ్యే రూ.లక్ష ఎల్‌వోసీని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించారని చెప్పారు. అడగ్గానే ఎమ్మెల్యే రూ.లక్ష మంజూరు చేయించి ఆ కుటుంబానికి అండగా నిలిచారన్నారు. ఆపద అంటే నేనున్నానని పల్లా పేదలకు అండగా నిలువడంతో ఆ కుటుంబం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, ఐవీఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు జిల్లా సందీప్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గందమల్ల నరేందర్, నాయకులు బొమ్మెన ఆంజనేయులు, జంగిటి సిద్ధులు, బొమ్మెన సందీప్‌గౌడ్, బొడిగం గోవర్ధన్‌రెడ్డి, గుర్రాల అనిల్‌రెడ్డి, గంగపురం నందం పాల్గొన్నారు.

స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు

ఆదర్శ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

బచ్చన్నపేట, జనవరి 11: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన వారిని ప్రిన్సిపాల్ అభినందించారు. విద్యాశాఖ అధికారిగా భరణి, జిల్లా ఉప విద్యాశాఖాధికారిగా దీక్షిత, మండల నోడల్ అధికారిగా రాఘవేంద్ర, హెచ్ఎంగా సమీర వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గొల్లపల్లి బాపురెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 11 : తెలంగాణ రజక చేతి వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను గురువారం జిల్లా కమిటీ సభ్యుడు పొన్న శ్రీనివాస్, మండల కన్వీనర్ అక్కనపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఆర్డీవో తన వ